www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 246 | బుధవారం | 05- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## భారీ అగ్నిప్రమాదం.. పేలిపోతున్న బ్యారెల్స్..



2

## విశాఖ స్టీల్ ప్లాంట్‌పై లోక్ సభలో చర్చ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : విశాఖ స్టీల్ ప్లాంట్‌పై పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర

2


## వాళ్లను పంపేందుకు ముహూర్తం కావాలా..?



తొలిఅడుగు, న్యూఢిల్లీ : అక్రమ వలసదారులపై అమెరికా ఉక్కుపాదం మోపి వారివారి దేశాలకు వెనక్కి పంపుతుంటే.. భారత్‌లో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి నెలకొంది. అక్రమంగా భారత్‌లో చొరబడి నివసిస్తున్నవారిని వెనక్కి పంపకుండా కాలయాపన చేస్తున్న అస్సాం ప్రభుత్వంపై ఏకంగా సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అమెరికాలో వీసా గడువు ముగిసిన తర్వాత కూడా అక్కడే ఉంటున్నవారితో పాటు అక్రమ మార్గాల్లో ఆ దేశంలోకి చొరబడి స్థానిక అమెరికన్ల అవకాశాలను కొల్లగొడుతున్నవారు లక్షల సంఖ్యలో ఉన్నారు. వారందరినీ వెనక్కి పంపి స్థానిక అమెరికన్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తానంటూ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చిన ట్రంప్, అధికారంలోకి వచ్చిన

2

## సీఎం చంద్రబాబుకు కీలక సూచన



2

## దురాశలకు ఎన్నికల సంఘం లొంగదు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : బీజేపీ ముందు కేంద్ర ఎన్నికల సంఘం లొంగిపో యిం దంటూ ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం

2

## సర్వేలో పాల్గొనంది వీళ్లే



అసెంబ్లీలో పేర్లు బయటపెట్టిన సీఎం

తొలిఅడుగు, హైదరాబాద్ : కుల గణన, ఎస్సీ వర్గీకవరణపై తెలంగాణ అసెంబ్లీలో చర్చ జరుగుతోంది.

2

# కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- అన్నీ రాష్ట్రాల కంటే ముందే వర్గీకరణను అమలు చేస్తాం - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన**



తొలిఅడుగు, హైదరాబాద్ : ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. అన్నీ రాష్ట్రాల కంటే ముందే వర్గీకరణను తామే అమలు చేస్తామని మరోసారి సీఎం ప్రకటించారు. వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశామని, ఆ కమిషన్ తాజాగా రిపోర్టు ఇచ్చిందని ఆయన చెప్పారు. ఆ కమిషన్ కూడా ఎస్సీ వర్గీకరణ చేయాలనే సిఫార్సు చేసినట్లు అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు తాము కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు.తెలంగాణలో ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను ఏకసభ్య కమిషన్ గుర్తించిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వారిని మూడు గ్రూపులుగా వర్గీకరించాలని కమిషన్ సిఫార్సు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎస్సీలను గ్రూప్ 1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సూచించిందని, మొత్తం 15 శాతం రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రూప్-1లో 15 ఉప కులాలకు ఒక శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చెప్పినట్లు సీఎం పేర్కొన్నారు. ఆ 15 ఉపకులాల జనాభా 3.288 శాతంగా ఉందని ఆయన వెల్లడించారు. గ్రూప్-2లోని 18 ఉప కులాలకు 9 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కమిషన్ చెప్పిందని, ఆ 18 ఉప కులాల జనాభా 62.748గా ఉందని సీఎం తెలిపారు. గ్రూప్-3లోని 26 ఉప కులాలకు 5 శాతం రిజర్వేషన్‌ను ఏకసభ్య కమిషన్ సిఫార్సు చేసినట్లు సీఎం చెప్పారు. ఈ 26 ఎస్సీ ఉప కులాల జనాభా 33.963 శాతంగా ఉందని పేర్కొన్నారు.

# తిరుపతిలో ఉత్కంఠకు తెర

**- డిప్యూటీ మేయర్ ఉపఎన్నికలో టీడీపీ విజయం - టీడీపీ అభ్యర్థి మునికృష్ణకు మద్దతుగా 26 ఓట్లు**

తొలిఅడుగు, తిరుపతి : నాలుగు రోజులుగా తిరుపతిలో జరుగుతున్న ఉత్కంఠకు తెరపడింది. డిప్యూటీ మేయర్ ఉపఎన్నికలో టీడీపీ విజయం సాధించింది. టీడీపీ అభ్యర్థి మునికృష్ణకు మద్దతుగా 26 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి లడ్డు భాస్కర్‌కు మద్దతుగా 21 ఓట్లు వచ్చాయి. తీవ్ర ఉత్కంఠ మధ్య జరిగిన ఎన్నికలో కూటమి విజయం సాధించింది. అయితే అప్రజాస్వామికంగా గెలిచారని వైసీపీ ఎంపీ గురుమూర్తి విమర్శించారు. తమకు బలం ఉంది కాబట్టే గెలిచామని టీడీపీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కౌంటర్ ఇచ్చారు. ప్రజలు ఎప్పుడో వైసీపీని తిరస్కరించారన్న కూటమి నేతలు విమర్శించారు. తొలుత ఓటు వేసేందుకు సభ్యులంతా సెనెట్‌హాల్‌కు వచ్చారు. వైసీపీ, టీడీపీ మద్దతు దారులంతా ఒకే దగ్గర కూర్చున్నారు. ఓటింగ్ ప్రారంభించిన అధికారులు.. వైసీపీ అభ్యర్థికి అనుకూలంగా ఉన్న వారిని చేతులు లేపాల్సిందిగా కోరారు. 21 మంది చేతులెత్తారు. ఆ తర్వాత టీడీపీ అభ్యర్థికి 26 ఓట్లు వచ్చాయి. ఓటింగ్ సంఖ్యను బట్టి టీడీపీ అభ్యర్థిని విజేతగా ప్రకటించారు. డిప్యూటీ మేయర్ పదవిపై ఎన్నిక జరిగిన తర్వాత, సమావేశ మందిరంలో కాసేపు హైడ్రామా చోటుచేసుకుంది. టీడీపీ అభ్యర్థికి ఓటువేసిన మహిళా కార్పొరేటర్.. వైసీపీకి చెందిన సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. టీడీపీకి ఓటేసిన కార్పొరేటర్ కన్నీళ్లు పెట్టుకుంటూ సెనెట్‌హాల్ నుంచి బయటకు వచ్చారు. వైసీపీ తరఫున గెలిచి సభ్యులను బెదిరించి ఓట్లు వేయించుకుని గెలిచారని ఎంపీ గురుమూర్తి ఆరోపించారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. వైసీపీ



విమర్శలను కూటమి నేతలు తిప్పికొట్టారు. తిరుపతి ప్రజలు వైసీపీని తిరస్కరించారన్నారు తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు. వైసీపీకి బలం లేదు కాబట్టే ఓడిపోయారని చెప్పారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బిగ్ షాక్



తొలిఅడుగు, హైదరాబాద్ : కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బిగ్ షాక్ తగిలింది. సుప్రీంకోర్టు

2

## ప్రజావాణికి 7,142 దరఖాస్తులు



తొలిఅడుగు, హైదరాబాద్ : మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం

2

# వాళ్లను పంపేందుకు ముహూర్తం కావాలా..?

మొదటిపేజీ తరువాయి

మర్నాటి నుంచే ఏరివేత కార్యక్రమం చేపట్టారు. అలా ఆ దేశంలో అక్రమంగా నివసిస్తున్నవారిలో సుమారు 18,000 మంది భారతీయులు ఉన్నారని అమెరికన్ ప్రభుత్వ సంస్థలు గుర్తించాయి. వారందరినీ డిటెన్షన్ సెంటర్లలో పెట్టిన అమెరికా, 205 మందిని మిలటరీ విమానం సీ-17లో ఎక్కించి భారత్‌కు వెనక్కి పంపించింది. టెక్సాస్ నుంచి బయలుదేరిన ఆ విమానం భారత్‌లోని అమృత్‌సర్ చేరుకుంది.

నిజానికి భారతీయులను ప్రపంచవ్యాప్తంగా "మోస్ట్ యాక్సెప్టబుల్ కమ్యూనిటీ"గా చెబుతుంటారు. అంటే ఏ దేశానికి వెళ్లినా సరే.. భారతీయులు అక్కడి సంస్కృతి, సాంప్రదాయాలను, చట్టాలను గౌరవిస్తూ.. తమ సంస్కృతిని సైతం కాపాడుకుంటూ జీవనం గడుపుతుంటారు. భారతీయుల కారణంగా స్థానికంగా ఆయా దేశాల్లోని యువతకు ఉపాధి అవకాశాలు తగ్గుతాయి తప్ప శాంతిభద్రతల పరంగా ఎన్నడూ విఘాతం కల్గించిన దాఖలాలు లేవు. అదే పాకిస్తాన్, సిరియా, ఇరాన్, ఇరాఖ్ వంటి మధ్య ఆసియా, పశ్చిమాసియా దేశాల నుంచి శరణార్థులుగా యూరప్ దేశాలకు వెళ్లినవారు శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ.. అత్యాచారాలు, హత్యలకు పాల్పడుతూ అక్కడి సమాజంలో అలజడి సృష్టిస్తున్నారు. కొందరైతే ఏకంగా మతోన్మాదంతో ఉగ్రవాద చర్యలకు సైతం తెగబడుతూ మారణహోమాలు సృష్టిస్తున్నారు. ఈ తరహా పరిస్థితులు భారతీయుల కారణంగా తలెత్తలేదు. అయితే అక్రమమార్గాల్లో ఏ దేశానికి ఎవరు వెళ్లినా అది చట్ట విరుద్ధమే. అలా వెళ్లి అమెరికాలో ఉంటున్న భారతీయల విషయంలో భారత ప్రభుత్వం సైతం అమెరికా ప్రభుత్వానికి సహకరిస్తామని ప్రకటించింది. కానీ భారత్‌లోకి అక్రమంగా చొరబడి నివసిస్తున్నవారి విషయంలో ఏం చేస్తోంది? ఇదే ప్రశ్న ఇప్పుడు సుప్రీంకోర్టు సంధించింది.

**- ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నారా?**

అక్రమ చొరబాటుదారులుగా గుర్తించినవారిని వెంటనే వెనక్కి పంపకుండా మీనమేషాలు లెక్కిస్తున్న అస్సాం ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ముహూర్తం కోసం ఎదురుచూస్తున్నారా అంటూ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విరుచుకుపడింది. బంగ్లాదేశ్‌తో సరిహద్దు కల్గిన పశ్చిమ బెంగాల్, అస్సాం వంటి రాష్ట్రాల్లో అక్రమ చొరబాట్ల సమస్య చాలా ఎక్కువగా ఉందన్న విషయం అందరికీ తెలిసిందే. అందులో తృణమూల్ కాంగ్రెస్ పాలిత పశ్చిమ బెంగాల్ బంగ్లాదేశీ అక్రమ వలసదారులకు ఓటర్ ఐడీ కార్డు సహా ప్రభుత్వ ఫలాలన్నీ అందజేస్తూ ఓటుబ్యాంకుగా మార్చుకుంటోంది. అలా వచ్చిన బంగ్లాదేశీ చొరబాటుదారులు స్థానిక ప్రజల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కొల్లగొట్టడమే కాదు, మతోన్మాదాన్ని ప్రదర్శిస్తూ ఉగ్రవాద కార్యాకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం సరిహద్దు రాష్ట్రాల్లో నేషనల్ రిజిస్ట్ ఆఫ్ సిటిజన్స్‌ని తీసుకొచ్చి అక్రమ చొరబాటుదారులను గుర్తించే ప్రక్రియ చేపట్టింది. అలా గుర్తించినవారిని వెనక్కి పంపే క్రమంలో డిటెన్షన్ సెంటర్లలో పెట్టింది. అలా గుర్తించిన 63 మందిని వెనక్కి పంపకపోవడంపై సుప్రీంకోర్టు ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది.

# విశాఖ స్టీల్ ప్లాంట్‌పై లోక్ సభలో చర్చ

ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ వెల్లడించారు. స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే ఉద్దేశంతోనే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించినట్లు లోక్ సభ సాక్షిగా కేంద్ర మంత్రి తెలిపారు. జనవరి 31 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై లోక్ సభలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, జనసేన ఎంపీ బాలశౌరి ప్రశ్నలు లేవనెత్తారు. ఈ మేరకు స్టీల్ ప్లాంట్‌పై కేంద్ర మంత్రి భూపతి రాజు క్లారిటీ ఇచ్చారు. ప్లాంట్‌ను కాపాడేందుకే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఆమోదించినట్లు ఆయన స్పష్టం చేశారు. సంస్థని రక్షించుకోవాలనే ఆలోచనతోనే కేంద్రం వేల కోట్ల ప్రకటించి ముందడుగు వేసినట్లు చెప్పుకొచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, మొత్తం అప్పులు, బకాయిలు, రుణాలు సహా రూ.38,965 కోట్ల నష్టాల్లో సంస్థ ఉందని కేంద్రమంత్రి భూపతిరాజు వెల్లడించారు. ఉద్యోగులకు జీతాలు చెల్లింపులోనూ సంస్థకు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో ఉద్యోగులకు కొద్దిమేర మాత్రమే వేతనాలు చెల్లించినట్లు ఆయన చెప్పారు. 2024 ఏప్రిల్, డిసెంబర్ మధ్య సంస్థ రూ.12,615 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిందని, అయినా రూ.3,943 కోట్ల నష్టాన్ని చవిచూసిందని కేంద్రమంత్రి వెల్లడించారు. సంస్థ గురించి ఆందోళన చెంది, దాన్ని పరిరక్షించేందుకు ప్రత్యేక ప్యాకేజీతో చర్యలు చేపట్టినట్లు భూపతిరాజు

# సీఎం చంద్రబాబుకు కీలక సూచన

**తొలిఅడుగు, విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుల గణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

మనమెంతో మనకంతా అన్నట్లుగా.. రాజకీయ, సామాజిక, విద్యా, ఉద్యోగాలలో వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇక ఓ వైపు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వైఎస్ షర్మిల సూచించారు. వెంటనే ఏపీలో సైతం కులగణన సర్వే చేపట్టాలని.. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి సూచించారు.

# దురాశలకు ఎన్నికల సంఘం లొంగదు

మొదటిపేజీ తరువాయి

కేజ్రీవాల్ ఆరోపణలు గుప్పించారు. ఈ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల సంఘం తనదైన శైలిలో మంగళవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించింది. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్నికల సంఘాన్ని దుర్వినియోగం చేస్తున్నారంటూ తరచూ ఆరోపణలు గుప్పిస్తున్నారని.. ఇలాంటి దురాశలకు ఎన్నికల సంఘం లొంగదని స్పష్టం చేసింది. ఈ ఎన్నికల్లో ఈసీఐని ఒకే సభ్య సంస్థగా భావించి.. ఉద్దేశపూర్వకంగా ఒత్తిడి తెచ్చే వ్యూహాలను సైతం గమనించామంది.

ఈ నేపథ్యంలో వివేకంతో వ్యవహరించాలని నిర్ణయించినట్లు తెలిపింది. అయితే ఎక్స్ ఖాతా వేదికగా ఈసీఐ స్పందిస్తూ.. ఎక్కడ ఆమ్ ఆద్మీ పేరు కానీ.. కేజ్రీవాల్ పేరు కానీ లేకుండా కేంద్ర ఎన్నికల సంఘం స్పందించింది. ఈ ఎన్నికల వేళ.. రాజకీయ పార్టీలతోపాటు అభ్యర్థులు లేవనెత్తిన సమస్యలపై 1.5 లక్షల మంది అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వివరించింది. వారంతా న్యాయ బద్ధంగా.. ఎక్కడ పక్షపాతం లేకుండా.. స్టాండర్డ్ అపరేటింగ్ ప్రొసిజర్ ద్వారా నిపక్షపాతంగా పని చేస్తున్నారని ఈసీఐ స్పష్టం చేసింది.

# సర్వేలో పాల్గొనంది వీళ్లే

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సామాజిక కులగణన సర్వేలో అనేక మంది ప్రముఖులు పాల్గొనలేదని అసెంబ్లీలో తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకం ఇంటింటి సర్వే చేస్తే కొందరు ప్రముఖులు ఈ సర్వేలో పాల్గొనలేదన్నారు. సర్వేలో పాల్గొనని వారు ఎవరెవరో పేర్లతో సహా సభ ముందు పెట్టారు సీఎం. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మాజీ మంత్రులు కల్వకుంట్ల తారకరామారావు, తన్నీరు హరీష్ రావు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదని అన్నారు. ఇదే విషయంపై పలువురిని అడిగితే "నువ్వు ఇచ్చిన సర్వేలో ఐదో పేజీలో భూమి వివరాలు అడిగాం. ఒక్క దెబ్బకు ఎవరూ సమాచారం ఇవ్వలేదు" అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మూడు కోట్ల 54 లక్షల మంది సర్వేలో పాల్గొంటే ఇక్కడున్న ఎమ్మెల్యేలు, మంత్రులంతా వివరాలు ఇచ్చారని తెలిపారు. కానీ భూముల వివరాలు అడిగినందుకే కొందరు సర్వేలో పాల్గొనకపోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంత ముఖ్యమైన చర్చలో తప్పుడు నివేదకలు తీసుకువచ్చి రచ్చ చేస్తున్నారని మండిపడ్డారు. మేము చెప్పిన ప్రకారం 15 శాతం ఓసీలు ఉంటే, ఓసీలు 21శాతం అంటూ తప్పుడు లెక్కలు చెబుతున్నారన్నారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీ జనాభా 51 శాతం అని.. మేం చేసిన సర్వే ప్రకారం బీసీ జనాభా 56 శాతంగా ఉందన్నారు. సర్వేపై అపోహలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. పాయల్ శంకర్ అపోహలు సృష్టించేలా మాట్లాడుతున్నారని వ్యాఖ్యలు చేశారు. 1930 నుంచి ప్రతీ పది సంవత్సరాలకు జనాభా లెక్కలు చేశారని తెలిపారు.

2014లో నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యత స్వీకరించక ఈరోజు వరకు జనాభా లెక్కలు చేయడం లేదని అన్నారు. బలహీన వర్గాలకు వారి హక్కులు ఇవ్వడం బీజేపీ ఇష్టం లేని కారణంగా జనాభా లెక్కలు చేయడం లేదని విమర్శించారు. స్వాతంత్ర్యం వచ్చాక 70 సంవత్సరాలు కొనసాగిన జనాభా లెక్కల ప్రక్రియ మోదీ ప్రధాని అయ్యాక ఎందుకు జరగడం లేదని నిలదీశారు. 2024లో చేపట్టిన ఈ లెక్కలే.. అధికారిక లెక్కలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అధికారికంగా సేకరిస్తున్న సమాచారాన్ని ప్రజాప్రతినిధులుగా ఉండే పక్కదారి పట్టించి... వివరాలు ఇవ్వకుండా సభలో తప్పుడు లెక్కలు చూపుతున్నారని మండిపడ్డారు. సర్వలో పాల్గొనని ఎమ్మెల్యేలు సర్వేలో పాల్గొని వివరాలు ఇవ్వాలన్నారు. ఇన్ని సంవత్సరాలు ఆలస్యమైనప్పటికీ ఇప్పటికైనా బలహీన వర్గాల కోసం పనిచేద్దామని అన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు బిగ్ షాక్

మొదటిపేజీ తరువాయి

ఆదేశాలతో మంగళవారం శాసనసభ కార్యదర్శి పార్టీ మారిన పలువురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నోటీసులు పంపించారు. పార్టీ ఫిరాయింపులపై బిఆర్ఎస్ వేసిన అనర్హత పిటిషన్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని అసెంబ్లీ సెక్రెటరీ నోటీసులో పేర్కొన్నారు. అయితే, వివరణ ఇచ్చేందుకు తమకు కొంత సమయం కావాలని ఎమ్మెల్యేలు కోరినట్లు సమాచారం.కాగా, 2024లో అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలె యాదయ్య, తెల్లం వెంకట్రావు, సంజయ్ కుమార్, బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, ప్రకాశ్ గౌడ్, గూడెం మహిపాల్ రెడ్డి, అరికెపూడి గాంధీలు ..కాంగ్రెస్ లో చేరిన సంగతి తెలిసిందే.

# భారీ అగ్నిప్రమాదం.. పేలిపోతున్న బ్యారెల్స్..

**తొలిఅడుగు, హైదరాబాద్ :** చర్లపల్లి పారిశ్రామికవాడ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సుగుణ రసాయన పరిశ్రమలో మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఫ్యాక్టరీలోని కెమికల్ బ్యారెల్స్ ఒక్కొక్కటిగా పేలిపోతుండడంతో ప్రమాద తీవ్రత మరింత పెరుగుతోంది. భారీ పేలుళ్లతో మంటలు ఎగసిపడుతూ దట్టమైన పొగ చుట్టుపక్కల ప్రాంతం మొత్తం వ్యాప్తిస్తోంది. ఫ్యాక్టరీ పక్కనే రహదారి ఉండడంతో పేలుళ్ల ధాటికి ప్రయాణికులు పరుగులు తీశారు. స్థానికులు సైతం తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పే పయత్నాలు ముమ్మరం చేశారు. కాగా, ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.





# ప్రజావాణికి 7,142 దరఖాస్తులు

మొదటిపేజీ తరువాయి




7142 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 175, విద్యుత్ శాఖ కు సంబంధించి 135, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 46, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 01, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 4860 దరఖాస్తులు వచ్చాయి, పౌర సరఫరాల శాఖ కు సంబంధించి 1861 (రేషన్ కార్డులు) దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 64 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

# కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ మల్ల బంద్దిగా మారింది

- ఇచ్చిన్న హామీల అడుగబోతే అక్రమ అరెస్టులు రేవంత్ రెడ్డి బెదిరింపులు
- తెలంగాణ ప్రజల ఆలోచన విధానమే కేసీఆర్
- బీఆర్ఎస్ జండా పండుగలో కాంగ్రెస్ తప్పిదాలను వివరించ్చిన రాధాకృష్ణ శర్మ, పాల సాయిరాం

తొలిఅడుగు, చిన్నకోదూరు, ఫిబ్రవరి 04 : తెలంగాణ ప్రజల ఆలోచన విధానం వారి యొక్క ఆకాంక్షనే కెసిఆర్ గారిని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మండల సమన్వయకర్త పాల సాయిరాములు అన్నారు. మాజీ మంత్రివర్యులు హరీష్ రావు గారి ఆదేశాల మేరకు చిన్నకోదూరు మండలంలో జెండా పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఈరోజు అనంతసాగర్ చర్ల అంకిరెడ్డిపల్లి గ్రామాలలో జండా కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాధాకృష్ణ శర్మ, పాల సాయిరాం లు మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం ఆంధ్ర వలసవాదుల చేతిలో తెలంగాణ ప్రజలు నలిగిపోతున్న తరుణంలో కేసీఆర్ గారు ఉద్యమం చేపట్టి 15 సంవత్సరాలుగా పోరాటం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ సాధించడమే కాకుండా రాష్ట్ర ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా తాగు సాగు నీరు అందించడానికి కాలేశ్వరం ప్రాజెక్టు ప్రారంభించి అనాదికాలంలోనే ప్రాజెక్టును పూర్తి చేసి అటు రైతులకు సాగునీరు ఇటు ప్రజలకు తాగునీరు అందించడమే కాకుండా రైతులకు రైతు బందు రైతులకు ఇన్సూరెన్స్ లక్ష రూపాయల రుణమాఫీ వృద్ధులకు రెండువేల పింఛను గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారం డెలివరీ స్త్రీలకు కేసీఆర్ కిట్టు ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పథకాలు చేపట్టి ప్రజలను ఆదుకున్న మహా నాయకుడు కేసీఆర్ గారేనని కల్లబొల్లి మాటలతో ఇవాళ రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మైమార్పించి సాధ్యం కానీ హామీలతో నమ్మపలికి అధికారం చేపట్టి ఇవాళ ఏ ఒక్క హామీ నెరవేర్చకపోవడంతో ప్రజల పక్షాన హామీలు నెరవేర్చమని అడిగితే వీధి రౌడీ లాగా బూతు మాటలు మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి మాట్లాడని విధంగా పేగులు మెడకేసుకుంటానని మాట్లాడడం రేవంత్ రెడ్డి అవివేకానికి నిదర్శనమని అతని గుండాయిజానికి నిదర్శనమని వారు అన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు ఇయ్యాల కట్టి ఉండకుంటే ప్రజలకు రైతులకు నీళ్లు అందేవా దీనికి సమాధానం రేవంత్ రెడ్డి చెప్పాలని వారు అన్నారు ఇట్టి కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ములకల కనకరాజు, బోడిగే సదానందం, మాజీ వైస్ ఎంపీపీ కీసరి పాపయ్య, మేడికాయల వెంకటేశం, కొండం రవీందర్ రెడ్డి, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, భూంపల్లి బాపురెడ్డి, ఇన్చార్యులు బాలయ్య, నరసింహారెడ్డి, రంగయ్య, శ్రీనివాసు మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్, కాముని ఉమేష్, గాలిపెల్లి లక్ష్మణ్, భూంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి పొందిన ఎస్సై యాదయ్య కు ఘన సన్మానం

- బీజేపీ జిల్లా నాయకులు వడ్డె రాజు



తొలిఅడుగు, అమనగల్, ఫిబ్రవరి 4 అమనగల్ : ఆమనగల్లు పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఏఎస్ఐ గా పనిచేస్తున్న యాదయ్యకు ఇటీవలే ఎస్సైగా పదోన్నతి రావడంతో స్థానిక నాయకులు పూలమాల శాలువాలతో ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిదంగా యాదయ్య కు ఎస్ ఐ గా ప్రమోషన్ రావడం చాలా సంతోషంగా ఉందని బిజెపి నాయకులు తెలియజేశారు. ఆయన ఎంతో కాలంగా పనిచేస్తున్న ప్రజల లో మంచి వ్యక్తిత్వం పోంది పెట్రోలింగ్ నిర్వహించి ఎనో కేసులను చేదించారు. ఈ కార్యక్రమం లో వడ్డే రాజు,బైకని అశోక్, జెనిగేలగిరి,కడారి మహేష్, అమర్,గుజ్జరి గోపి, తదితరులు పాల్గొన్నారు.

# మారు తండ్రి చేతిలో చిత్రహింసలకు గురైన చిన్నారుల కొరకు ప్రెస్ మీట్

- జంగారెడ్డిగూడెం ఆర్డీవో రమణ



తొలి అడుగు, జంగారెడ్డిగూడె, ఫిబ్రవరి 4 : జంగారెడ్డిగూడెం మారు తండ్రి, కన్నతల్లి చేతిలో చిత్రి హింసలకు గురైన చిన్నారులకు జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో కొనసాగుతున్న వైద్యం అని సర్టిఫికెట్ చేశారు. మరో మూడు రోజుల తర్వాత ఆస్పత్రి నుండి వచ్చారు చేస్తామని, డిశ్చార్జ్ అనంతరం కలెక్టర్ ఆదేశాలపై చిల్డ్రన్స్ హెూమ్ కు తరలిస్తామని తెలియజేశారు. చిన్నారుల కోసం బ్యాంకులో ఏర్పాటు చేసిన జాయింట్ ఖాతా నెంబరు 02591201003035 అనే నెంబర్ కు ఎవరైనా దాతలు ముందుకు పిల్లలకు వచ్చి సహాయం చేయాలనుకునేవారు, పైన ఉన్న ఎకౌంటునెంబర్ కు సహాయం చేయాలని తెలియజేశారు. ఈ బ్యాంక్ అకౌంట్ లో జమ అయినటువంటి డబ్బులను పిల్లలు మైనార్టీ తీరిన తర్వాత వాళ్లకు అప్ప చెప్పడం జరుగుతుంది అని తెలియజేశారు కన్నతండ్రి వచ్చి నాకు సంరక్షణకు ఇమ్మని అడుగుతున్నాడు అని, విలేకర్ల ప్రశ్నకు సమాధానం ఇస్తూ వాటి యొక్క ఆదేశాలు జిల్లా కలెక్టర్ ఆలోచిస్తారని తెలియజేశారు. హాస్పటల్ చికిత్స పొందుతున్న పిల్లలను బాలా సదనం ఏలూరు లో వాళ్ల సంరక్షణ కొనసాగుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఎమ్మార్వో స్లేవ జోజి, మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం జనరల్, ఫిబ్రవరి 04 : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామం నందు తెల్ల మద్ది చెట్టు తొర్రలు స్వయంబులి వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో తెల్లవారుజామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాత సేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివా రూ ప్రత్యేకంగా భక్తులకు దర్శనం ఇచ్చారు. తమలపాకులతో విశేష పూజలు జరిగాయి స్వామివారికి ప్రీతికరమైన మంగళవారం మరియు రథసప్తమి కావడంతో దర్శనాలకు అధి సంఖ్యలో భక్తులు బారులు తీయని దర్శించుకున్నారు. భక్తుల హనుమాత్ నామస్మరణం ఆలయం మార్మ్రోగింది. భక్తుడు శ్రీ స్వామియే ఆలయం చుట్టూ 108 అధ్యక్షులు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ స్వామి తమ కొరకు తీర్చుకొనుబంగారంగా భక్తులు కొలుస్తారు. మధ్యాహ్నా వరకు దేవస్థానం న కు దేవస్థానమునకు వివిధ సేవల రూపేనా రూ, 1,66,132/- లు సమకూరు నది. సుమారు 1800 మంది భక్తులు స్వామివారి నిత్యానంద సత్రం నందు అన్న ప్రసాద వితరణ చేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కొరగంటి రంగారావు పర్యవేక్షణలో తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారిని ఆర్ వి చందన తెలిపారు.

# బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

- 12 వ రోజుకు చేరిన దీక్ష
- ఐద్వ మహిళా సంఘం జిల్లా నాయకులు బూడిది అంజమ్మ



తొలిఅడుగు, జనగాం, ఫిబ్రవరి 04 :జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరిగా వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు మంగళవారం 12 వ రోజుకు చేరాయి. బూడిది అంజమ్మ మహిళా సంఘం జిల్లా నాయకులు పూలమాల వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... అఖిలపక్షాల ఆధ్వర్యంలో ఈ రిలే నిరాహార దీక్షలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రజల పక్షన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని మంజూరు చేయించాలని అన్నారు. వీడికి మహిళా సంఘం అండగా ఉంటుంది అని అన్నారు. ప్రజా సమస్యలు అండర్పాస్ బ్రిడ్జి నీ నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉందని ఈ విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. రేపు ఈక్కడ ఎండర్ పాస్ గురించి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలన్నారు. ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలి తప్పా ప్రజలకు నష్టం చేసే విధంగా అభివృద్ధి కాదు అని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్ష తోటి ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలకు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింగాల సుగుణ శాఖ కార్యదర్శి.

దీక్షలు కూర్చున్నవారు

పట్టణ కమిటీ సభ్యులు బూడిది ప్రసాద్, శనిగచెర్ల శిరీష, నాలగిరి సాయికీర్తి, డల్ల అద్దాలు, చిలుకూరి మల్లమ్మ, మేకల నరసమ్మ, శివరాత్రి హేమలత, రోజ, విజయ, సముద్రాల సైలస్, మేడ చిన్న ఏసు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డప్పుల వేల గొంతుకల సమావేశాన్ని జయప్రదం చేయండి

- మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు : పల్లెర్ల నరసింహ పిలుపు




తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, ఫిబ్రవరి : 04 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు పద్మ శ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు వేల గొంతులు అనే కార్యక్రమాన్ని మండలంలోని మాదిగ సోదరులు, అదేవిధంగా తెలంగాణలోని సబ్బండ వర్గాల ప్రజలు పాల్గొనాలని భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీ పల్లెర్ల నరసింహ మండల ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల నుండి మాదిగ సోదరులే కాకుండా బహుజనులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బోల్ల సుదర్శన్, బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, పార్టీ సీనియర్ నాయకులు కనతాల అశోక్ రెడ్డి, డోగిపర్తి సంతోష్, బచ్చు శ్రీనివాస్, గంగాధర్ దయాకర్, ఎదురుగట్ల వెంకటేశం, రంజిత్ రెడ్డి , ఆ మనగంటి శివకుమార్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆమోదం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు.



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 4 : మంగళవారం తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ క్యాబినెట్ ఎస్సీ వర్గ కారణ ను ఆమోదించటంపై ఆంధ్రప్రదేశ్ మాదిగ హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి శ్రేణులు, మరియు మాదిగ ఇతర 59 ఉప కులాల హర్ష వెలబుస్తున్నాయి. స్థానిక జంగారెడ్డిగూడెం ఎస్సీల ఆధ్వర్యంలో ఈరోజు బాబు జగజ్జివన్ రావు విగ్రహం వద్ద బాబు జగజ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్ ఆమోదముద్రం తెలియజేయడంపై ఎన్నో ఏళ్లుగా మాదిగ మరియు 58 కులాలు పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమం చేపట్టి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లా రూ అని, ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ ఉప కులాల విద్యార్థులు నిరుద్యోగులు ఆశలు నెరవేరాయని అన్ని కులాలను సమాన ప్రాతినిధ్యం నేటితో తెలంగాణలో సాధ్యమైందని దీనికి కారకులైన అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ఆమోదముద్ర తెలియజేయడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. మరియు సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అలాగే నేడు ఆంధ్రప్రదేశ్లో ఉన్న కూటమి ప్రభుత్వం తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులు ఈ రాష్ట్రంలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేసి దిశగా రాష్ట్ర క్యాబినెట్లో ఆమోదం తెలియజేసి వెంటనే ఆంధ్రప్రదేశ్ లో కూడా అమలు చేసి ఇక్కడున్న నిరుద్యోగులకు విద్యార్థులకు ఎస్సీలకు సమాన ప్రాతినిధ్యం ఎస్సీ సోదర తరుపున డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు ముప్పిడి శ్రీనివాసరావు, జంగారెడ్డిగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, ఇప్పుడు జగదీష్, గొల్లపల్లి కొండ, ఇప్పుడే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి భద్రతా మహెూత్సవం కార్యక్రమం


– జంగారెడ్డిగూడెం రవాణా శాఖ




తొలి అడుగు, జంగారెడ్డిగూడెం ఫిబ్రవరి 4 : రోడ్డు భద్రతా ఉత్సవాల కార్యక్రమాన్ని జంగారెడ్డిగూడెం ఆర్టీవో రమణ జెండా ఊపి ప్రారంభించారు సందర్భంగా జంగారెడ్డిగూడెం ఆర్టీవో రమణ మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారు ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ నెల మొత్తం హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఈనెల మొత్తం ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారు క్యాంపెయిన్ చేయడం జరుగుతుందని జంగారెడ్డిగూడెం మండలంలోని అందరికీ ముఖ్యంగా ఉద్యోగస్తులను దగ్గర నుండి మొదలుపెట్టి హెల్మెట్ అలవాటు చేయడం జరుగుతుందని, ఎవరైతే ఉద్యోగస్తులు హెల్మెట్ లేకుండా ఆఫీసుకు వస్తారు వాళ్లకి ఆరోజు లీవ్ కట్ ఆఫ్ చేయడం జరుగుతుందని గౌరవ కలెక్టర్ గారి ఆదేశాల మేరకు జంగారెడ్డిగూడెం ప్రజలకు రోడ్డు రవాణా మహెూత్సవం సందర్భంగా, వాహనం నడిపేటప్పుడు, హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని మద్యం తాగి వాహనం నడపకూడదని, ఆటోలలో ఓవర్ లోడ్ చేయకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా తీసుకోవాలని రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి సహకరించవలసిందిగా ప్రతి వాహనదారుడు తమకు తామే రక్షణ చేసుకోవాలని తెలియజేశారు.

# లక్ష డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం .

– హరీష్ కొడమంచిలి.
– ఈ పోరాటం మన కోసం కాదు మన బిడ్డల భావితరాల భవిష్యత్తు కోసం.








తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఫిబ్రవరి 04 : ఆలమూరు మండలం, పెనికేరు ఒకప్పుడు 1994 జూలై ఏడవ తారీఖున ప్రకాశం జిల్లా ఈదు ముడి గ్రామంలో మాన్యశ్రీ మంద కృష్ణ నాయకత్వంలో మొదలైన ఎమ్మార్పీఎస్ ఎన్నెన్నో మైల్ రాళ్లు దాటుకొని 30 సంవత్సరాల ఉద్యమ పోరాటంలో అలుపెరగని యోధుడు మాదిగ జాతి ముద్దుబిడ్డ గౌరవ శ్రీ మంద కృష్ణ అన్న ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారాన్ని ఇచ్చి గౌరవించడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మార్పీఎస్ నాయకులు హరీష్ కొడమంచిలి ఎమ్మార్పీఎస్ నాయకులు తెలియజేశారు. ఇంతటి గుర్తింపు ఇచ్చినా కేంద్ర ప్రభుత్వానికీ మాదిగ జాతి నాయకులు అందరూ కలిసి అభినందనలు తెలియజేయడంతో పాటుగా రేపటి రోజున అనగా ఫిబ్రవరి 7 తారీఖు హైదరాబాద్ మహానగరంలో జరగబోయే ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్ష డప్పులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ను జయప్రదం చేయాలని ప్రతి ఇంటి నుండి మన మాదిగ సోదరులు సంకకు డప్పు వేసుకొని లక్షలాదిగా తరలి వెళ్లాలని తద్వారా కృష్ణన్న చేపట్టిన లక్ష డప్పులు వేల గొంతులు అనే కార్యక్రమాన్ని ప్రతి ఒక మాదిగ సోదరులు, సోదరీలు అక్క చెల్లెమ్మలు , మన అన్న తమ్ముడు ఎమ్మార్పీఎస్, ఎం ఈ ఎఫ్, మాదిగ సంఘాల నాయకులు అందరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు .

# రెండో విడత ఉచిత కంటి ఆపరేషన్ కు తరలించిన కుంభం పౌండేషన్

– కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం



తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, ఫిబ్రవరి : 04 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు కుంభం పౌండేషన్ చైర్మన్ కుంభం కీర్తి రెడ్డి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి ఫినిక్స్ ఫౌండేషన్ హైదరాబాదు వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 903 మంది ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు. మొదటి విడతగా 116 మందిని ఆదివారం రోజు హైదరాబాదు లోని శంకర కంటి ఆసుపత్రికి తరలించి కంటి ఆపరేషన్ నిర్వహించడం జరిగినది. మంగళవారం రోజు రెండో విడతగా 51 మందిని కంటి ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని శంకర కంటి ఆసుపత్రికి బస్సుల ద్వారా పంపించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మైసోళ్ళ ప్రవీణ్ కుమార్, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బత్తిని వరుణ్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, జిల్లా మైనార్టీ సెల్ నాయకులు ఎండి సయ్యద్ బాబా, నాతాళ్ళ గూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లెం బాలరాజు, వెల్వర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉక్కుర్తి స్వామి నాయకులు కొండూరు సాయి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

– ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తున్న పాలకులపై ఉద్యమించాలి
– ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి: కల్లూరు ధర్మేంద్ర




తొలి అడుగు, యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ, ఫిబ్రవరి : 04 యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనదని, ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేస్తున్న పాలకులపై ఉద్యమించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా నిర్మాణ కౌన్సిల్ సమావేశం వలిగొండ మండలంలోని ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఈ సమావేశం జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో హామీలు ఇవ్వడం ఆ తరువాత, హామీల అమలును మర్చిపోవడం నీచ స్వార్థ రాజకీయాలకు తార్కాణమని వారు అన్నారు. ఇటీవల కేంద్ర సహా మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి కల్పన కోసం నిర్దిష్టమైన చర్యలు ప్రతిపాదించలేదని, విద్య, వైద్యం, ఉద్యోగకల్పన రంగంలో ప్రతిపాదనలన్నీ డొల్లగానే ఉన్నాయని, ఉద్యోగకల్పనా రంగం ఉద్యోగాలులేని రంగంగా మారిందని వాపోయారు. మోదీ ప్రభుత్వ తొలి పదేళ్లకాలంలో ఉద్యోగాల కల్పనే లేదని అన్నారు. మోదీ ప్రభుత్వకాలంలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆర్థిక మంత్రి నానాతంటాలు పడ్డారని ఆరోపించారు. సమ్మిళిత అభివృద్ధి, యువత సాధికారత, ఆర్థికరంగ వృద్ధి, పచ్చదనం వృద్ధి అవకాశాలను అపారంగా వినియోగించుకోవడం, మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడులు లాంటివి ప్రతిపాదించారని అన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలనునిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా గ్రామీణ, జిల్లా స్థాయి నుండే యువజన సాధికారత కోసం నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి సన్నద్ధత చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగాసీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ యువత నిరంతరం సమాజంలోని అంతరాలపై పోరాడాలని, శాస్త్రీయ భావజాలం వైపు ఆలోచనలు చేసేలా యువతను చైతన్యం చేయాలని వారు పిలుపునిచ్చారు. అదే విధంగా నేడు స్వార్థ పూరిత రాజకీయాలను భూస్థాపితం చేసేందుకు యువత రాజకీయాలకు ఆకర్షితులు కావాలని, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చేలా మంచివైపు చూడాలని అందుకు సమసమాజ స్థాపన కోసం పాటుపడుతున్న వామపక్ష రాజకీయ పార్టీలకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు సలిగంజి వీర స్వామి, ఏఐవైఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ. నయీమ్, సుద్దాల సాయి కుమార్, మొగుళ్ళ శేఖర్ రెడ్డి, తోటకూర శేఖర్, బత్తిని నరేష్, మెట్టు లక్ష్మీ నారాయణ, మామిడికాయల నరేష్, సంగీ అరవింద్, కాలే మల్లేష్, బెల్లి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

కాలుష్యంపై కానరాని హామీ!

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు బహుశా తొలిసారిగా ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రతిష్ఠాత్మకం కాబోతున్నాయి. పార్టీ నేతలు జైలుకు వెళ్లి రావడం, కేజ్రీవాల్ సిఎంగా తప్పుకోవడం వంటి పరిణామాల మధ్య ఎన్నికలు ఈ నెల 5న జరుగబోతున్నాయి. అయితే బిజెపి కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఎప్పుడూ లేని విధం గా వరాల జల్లుతో మేనిఫెస్టో విడుదల చేసింది. ఉచిత పథకాలకు తానేమీ తీసిపోనని చెప్పుకుంది. కానీ ఏ ఒక్కరూ ఢిల్లీ కాలుష్యంపై మాట్లాడడం లేదు. కేవలం ఉచిత పథకాలకే పరిమితం కావడం గమనార్హం. అయితే దేశ రాజధాని కావడంతో మోడీ కూడా ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఓ రకంగా చెప్పాలంటే ముక్కోణపు పోటీ జరుగుతోంది. ఢిల్లీలో అధికారానికి దూరంగా ఉంటూ వస్తున్న బిజెపి ఈసారి ఎట్లాగైనా అధికారం చేపట్టాలని పట్టుదలగా ఉంది. పదేళ్ల ఆప్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత అందుకు అనుకూలం కాగలదని ఆశిస్తున్నది. మొహల్లా క్లినిక్‌లు, కార్పొరేట్ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలలో కొంతమేరకు కేజ్రీవాల్‌కు దేశంలో మరే ఇతర ముఖ్యమంత్రి సాధింపలేని పాలనా విజయాలు సాధించినా గెలుపుకోసం అవి మాత్రమే సరిపోవు. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యమైన, అపరిశుభ్రమైన దేశ రాజధానిగా నేడు ఢిల్లీ అప్రతిష్ఠకు గురవుతున్నది. ప్రధాని నరేంద్ర మోడీ చెబుతున్నట్లు మరో మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగినా, 2047 నాటికి 'వికసిత్ భారత్'గా అభివృద్ధి చెందినా, ఇటువంటి రాజధాని నగరంతో అంతర్జాతీయంగా భారత్ సగర్వంగా నిలబడలేదు. ఒక వంక మురికి కాలువగా మారిపోయిన యమునా నది, ఇంకోవైపు ఎటు చూసినా కనిపించే వ్యర్థ పదార్థాలు. ఇవి కాకుండా కాలుష్యానికి కారణం అవుతున్నాయి. ఇవన్నీ కలిసి రాష్ట్ర ప్రభుత్వం అసమర్థత, వైఫల్యాలు ప్రజల ముందు నిలుస్తున్నాయి. అవినీతి వ్యతిరేక ఉద్యమం నుండి ప్రజాజీవనం ప్రారంభించిన కేజ్రీవాల్ స్వయంగా అవినీతి కేసులో జైలుకు వెళ్లిరావడం, ఆయన సహచరులు అనేక మంది వెళ్లడం కూడా ఆ పార్టీని ఆత్మరక్షణలో పడేస్తున్నాయి. ఆ కేసులు అన్ని రాజకీయ కక్ష సాధింపుగా నమోదు చేసినవి అని చెబుతున్నా, ఆ కేసులు ఏవీ న్యాయస్థానాల ముందు నిలబడే అవకాశాలు ఉన్నా, లేకున్నా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకనే తన రాజకీయ జీవనంలో పెను సవాల్‌ను ఇప్పుడు ఆయన ఎదుర్కొంటున్నారు. మరోవంక బలమైన స్థానిక నాయకత్వం లేకపోవడంతో 2014 నుండి వరుసగా మొత్తం 7 లోక్‌సభ సీట్లను గెల్చుకుంటున్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపికు పరాజయం తప్పడం లేదు. మీడియాలో సంచలనాలు సృష్టించే నాయకులపై ఆధారపడుతుంది. కానీ ఇతర పార్టీల మాదిరిగా క్షేత్రస్థాయిలో జనం మధ్యలో పనిచేసే నాయకులను ప్రోత్సహించడం లేదు. దానితో మొదటిసారిగా ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో సైతం పరాజయం తప్పలేదు.

'శేష్ మహల్' గురించి కొంతమేరకు కేజ్రీవాల్‌ను ఇరకాటంలో పడవేసినా, బంగారు పూత పూసిన టాయిలెట్ ఫిట్టింగ్‌లు, స్విమ్మింగ్ పూల్ వంటి అద్భుతమైన ప్రచారాల వివరాలు అవాస్తవమని వెల్లడి కావడంతో వెంటనే బిజెపి తమ ప్రచారాన్ని మార్చివేశారు. ఒక్కసారి అధికారం ఇస్తే ఢిల్లీ రూపురేఖలను తాము మాత్రమే మార్చగలము అని చెప్తున్నారు. ఢిల్లీ తీవ్రమైన నీటి సమస్య ఎదుర్కొంటున్న సమయంలో పొరుగునున్న హర్యానాలోని బిజెపి ప్రభుత్వం సహకరించే విధంగా కేంద్రం ఎటువంటి చొరవ తీసుకోలేక పోయింది. ఢిల్లీలోని దళితుల మద్దతు పొందటం బిజెపికి ఓ సవాల్‌గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి కేజ్రీవాల్‌తో సమానంగా ప్రజాదరణ గల నాయకులు ఎవ్వరూ బిజెపిలో లేరు. అందుకనే ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించేందుకు బిజెపి వెనకాడుతుంది. పైగా పలు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించకుండానే గెలుపొంది ప్రభుత్వాలు ఏర్పాటు చేయడం, ప్రజాదరణతో సంబంధం లేకుండా ముఖ్యమంత్రులను ఎంపిక చేస్తున్న బిజెపి ఢిల్లీలో సైతం కేవలం ప్రధాని మోడీ ప్రజాకర్షణపైననే ఆధారపడుతుంది. అయితే గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సమయం నుండి ఓటర్లను ఆకర్షించడంతో మోడీకి సైతం పరిమితులున్నాయని స్పష్టం కావడం బిజెపికి ప్రమాద సంకేతాలను సూచిస్తున్నది. అందుకనే ఢిల్లీ ఎన్నికలు బిజెపి నాయకత్వంపై అగ్నిపరీక్షగా మారాయి. ఈ ఎన్నికలలో గెలుపొందితే జాతీయ స్థాయిలో బిజెపికి వ్యతిరేకంగా కాంగ్రెస్‌తో సంబంధం లేకుండా కేజ్రీవాల్, అఖిలేశ్, మమతా బెనర్జీ వంటి వారు కలిసి బలమైన ప్రత్యామ్నాయం అందించే ప్రయత్నం చేసే అవకాశం ఉంటుంది. బిజెపికి సైతం జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ కాకుండా మరో నాయకుడు మోడీకి పోటీగా ఎదగడం ఇష్టం లేదు. అందుకనే కేజ్రీవాల్‌ను ఓడించడం ఆ పార్టీకి చాలా అవసరంగా ఉంది. ఢిల్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ఓ రకంగా ఏకాకిగా పోటీ చేస్తున్నది. ప్రతిపక్షాలు ఆప్ పట్ల సానుకూలత వ్యక్తంచేయడం రాబోయే రోజులలో జాతీయ స్థాయిలో ఆ పార్టీ మరింత ఏకాకిగా మారే సంకేతాలను అందిస్తున్నది. దేశ రాజధాని అసెంబ్లీ ఎన్నికలలో ఏపార్టీ కూడా కాలుష్యంపై హామీ ఇవ్వకపోవడం, ఏ పార్టీ చూసినా కానీ ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు గాని కాలుష్యం లేని ఢిల్లీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామని చెప్పడం లేదు.

## వేల్పుగొండ లో పేదవారికి అండగా తేజోదియా ఫౌండేషన్.

తొలి అడుగు, టేక్మాల్, ఫిబ్రవరి 04 : మెదక్ జిల్లా టెక్మల్ మండల్ వేల్పుగొండ గ్రామానికి చెందిన దాసరి లక్ష్మణ్ గత కొన్నీ రోజులుగా పక్షవాతంతొ బాధ పడుతున్నారు. దీనితో కుటుంబం పోషించడానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న తేజోదియా  టీమ్ లీడర్ గంధం దినాకర్ . వారికి కొన్ని రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులను అందచేశారు. అనంతరం తేజోదియా టీం ఇంతకు ముందు వేల్పుగొండలో అందించిన సేవలు మరువ లేనివి అని గ్రామస్తులు తెలిపారు గ్రామం లో ఇంకా ఎవరైనా ఉన్న నిరుపేద వారు ఉన్న వారికి తేజోధియ టీమ్  ఎప్పుడు అండగా ఉంటుంది అని అన్నారు.



## లక్ష డప్పులు - వేల గొంతులతో హైదరాబాద్ మహానగరం రేపటి రోజున దద్దరిల్లిపోవాలి.

తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఫిబ్రవరి 04 : అంగర ముందుగా పద్మశ్రీ గ్రహీత శ్రీ మాన్యశ్రీ మందా కృష్ణ మాదిగకు ఇంతటి గౌరవాన్ని ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా రేపటి రోజున హైదరాబాద్ మహానగరంలో జరగబోతున్న లక్ష డప్పులు – వేల గొంతులు అనే భారీ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో వున్న అన్ని గ్రామాల మాదిగలకు, ఎమ్మార్పీఎస్ నాయకుడు తాతపూడి రాజేష్ శర్మ ఎమ్మార్పీఎస్ నాయకులకు, ఎం ఈ ఎఫ్ నాయకులకు ,ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు, పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 7వ తారీఖున జరగబోవుతున్న  ఈ భారీ బహిరంగ సభకు ప్రతి ఒక్కరూ భారీగా తరలి వెళ్లాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమం మాదిగ మరియు మాదిగ ఉపకులాల వారి రేపటి భావితరాల భవిష్యత్తులకు కోసం మాన్యశ్రీ కృష్ణ మాదిగ చేస్తున్నటువంటి ఈ మహా యజ్ఞానికి ప్రతి ఒక్కరూ కూడా  వచ్చి పూర్తిస్థాయిలో లక్ష డప్పులు – వేల గొంతులతో హైదరాబాద్ మహానగరాన్నికి మాదిగల సత్తా అంటే ఏంటో చూపించాలని తాతపూడి రాజేష్ శర్మ మీడియాకు తెలియజేశారు.



## కళారంగ ఘనాపాఠి గరికపాటి

తొలి అడుగు,: కళలు సామాజిక ప్రగతికి దోహదం చెయ్యాలని, జనాన్ని చైతన్య స్ఫూర్తితో ముందుకు నడిపించాలని, అందుకు కళలు కరదీపికలు కావాలని ప్రతికరణ శుద్ధిగా నమ్మి ఆ లక్ష్య సాధనకు జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత వ్యక్తి గరికపాటి రాజారావు. కళ ప్రజాచైతన్యం కోసమేనని నమ్మి, జీవితాన్ని కళకే అంకితం చేసిన ప్రజా కళాకారుడు, ప్రజావైద్యుడు రాజారావు.నాటకరంగం ద్వారా ప్రజాకళా రంగానికి దిక్సూచిగా నిలచిన వైతాళికుడు డాక్టర్ గరికపాటి రాజారావు. తెలుగు నాటక రంగంలో అతి నవీన భావాలతో వినూత్న విలువలను ఆవిష్కరించి తెలుగు నాటక దశను, దిశను మార్చి సామాన్య ప్రజల సాంస్కృతిక సైనికుడిలా నిలచిన కళాస్రష్ట ఆయన. ప్రముఖ నటీనటులు జమున, అల్లు రామలింగయ్యను వెండితెరకు పరిచయం చేసిన ఘనత ఆయనదే. గరికపాటి రాజారావు (ఫిబ్రవరి 5, 1915 – సెప్టెంబరు 8, 1963) తెలుగు సినిమా దర్శకుడు, నాటకరంగ ప్రముఖుడు, ఆంధ్ర ప్రజానాట్య మండలి వ్యవస్థాపకులు. ప్రజానాట్య మండలి సాంఘిక నాటకాలకు పెద్దపీట వేసింది. ఈ నాటక సంఘం ద్వారా అనేకమంది ప్రతిభా వంతమైన కళాకారులు పరిచమయ్యారు. చెప్పికోదగిన వారిలో దేవిక, అల్లు రామలింగయ్య, సంగీత దర్శకులు మోహన్ దాస్, టి.చలపతిరావులు, నృత్యదర్శకుడు వేణుగోపాల్, రచయితలు సుంకర సత్యనారాయణ, వాసిరెడ్డి భాస్కరరావు, బుర్రకథ కళాకారుడు షేక్ నాజర్ ఉన్నారు. రాజారావు 1915 ఫిబ్రవరి 5వ తేదీన రాజమండ్రిలో గరికపాటి కోటయ్య, దేవరా రామలింగమ్మల దంపతులకు జన్మించారు. చిన్నప్పుడే కాకినాడలోని ఆదిభట్ల నారాయణదాసు హరికథకు వెళ్లి, పాటకు తగిన తాళం వేసి తన ప్రతిభను నిరూపించుకుని అభినందనలు పొందారు. చదువు కుంటున్న రోజుల్లో విచిత్ర వేషధారణలో ఆసక్తి చూపించిన రాజారావు, హరిశ్చంద్ర నాటకంలోనూ ఓ వేషం ధరించి పాఠశాల అధ్యాపకుల మెప్పు పొందారు. తరువాత విజయ నగరంలో మేనమామ సుబ్రహ్మణ్యం ఇంట చేరి ఎస్ఎస్ఎల్‌సి పూర్తి చేశారు. రాజారావుకు 15వ ఏటనే నాగేశ్వరమ్మతో వివాహం జరిగింది. తండ్రి ఉద్యోగం చేసిన సికిందరా బాదు లాలాగూడ వర్క్‌షాపులో చిన్న గుమాస్తాగా జీవనం సాగిస్తూ, పై ఉద్యోగి పీడన భరించలేక దానికి రాజీనామా చేసి 1937లో మద్రాసు చేరారు. మద్రాసులో ఎల్.ఐ.యం చదువుతున్న రోజులో పుచ్చలపల్లి రామచంద్రారెడ్డి (పుచ్చలపల్లి సుందరయ్య సోదరుడు) డాక్టర్ రామదాసు ఆయనకు ప్రాణ స్నేహితులు. అలాంటి స్నేహ వాతావరణ ప్రభావం వలన రాజారావు మార్క్సిస్టు రాజకీయ ఉద్యమాలవైపు ఆకర్షితులయ్యారు.


మద్రాసలో చదువుతున్నప్పుడే సహ విద్యార్థులతో కలిసి గుళ్లపల్లి నారాయణ మూర్తి రచించిన విడాకులు నాటకానికి దర్శకత్వం వహించాడు. మద్రాసులో రాజారావు దర్శకత్వంలో ప్రదర్శించిన షాజహాన్ నాటకం సంచలనాన్ని సృష్టించింది. షాజహాన్‌గా ఎస్వీఆర్ సాంబశివరావు, జహనారాగా డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు, ఔరంగజేబుగా రాజారావు అద్భుతంగా నటించి పలువురి ప్రశంసలు పొందారు. ఆ నాటకంలో రాజారావుకు సుప్రసిద్ధ నటుడు రూపశిల్పి దేవీప్రసాద్ రాయ్ చౌదరి మేకప్ చేయడం విశేషం. మద్రాసులో విద్యార్థులను సమీకరించి భమిడిపాటి బాగుబాగు, గాలి బాల సుందరరావు అపోహ వంటి నాటకాలను ప్రదర్శించారు. వృత్తి రీత్యా వైద్యుడైన రాజారావు ఉచితంగా వైద్య సేవలు అందించడానికి విజయవాడలోని పోరంకిలో ప్రజా వైద్యశాల నెలకొల్పి ఫీజులు తీసుకోకుండా మందులు కూడా తనే కొనుగోలు చేసి ఉచితంగా రోగులకు సేవ చేసేవారు. కొంతకాలం రాజమండ్రి లోనూ ప్రజావైద్యశాల నిర్వహించారు. రాజారావు 1953లో పుట్టిల్లు సినిమాను స్వయంగా నిర్మించి దర్శకత్యం వహించారు. ఈ సినిమాలో ప్రముఖ నటీనటులు జమున, అల్లు రామలింగయ్యను వెండితెరకు పరిచయం చేశారు. పుట్టిల్లు సినిమాలో వివిధ నటులు తమ నటనకు ప్రశంసలందుకున్నా ఈ సినిమా ఆర్థికంగా లాభించ లేదు. దానితో రాజరావు ఆర్థికంగా దెబ్బతిని అప్పుల పాలయ్యారు. కానీ వృత్తిరీత్యా వైద్యుడైన రాజారావు సంఘసేవ మాత్రం ఆపలేదు. ఒక్క రూపాయికి వైద్యం చేసిన సేవా తత్పరులు. పేదవారికి ఉచితం వైద్యం చేస్తుండేవారు. ఆ తరువాత ఈయన 1962లో విడుదలైన ఆరాధన వంటి సినిమాల్లో చిన్నాచితక పాత్రలు కూడా పోషించారు. ఆరాధనలో రాజశ్రీకి తండ్రి షావుకారు పాత్ర వేశారు. జైభవానీ నాటకాన్ని ప్రదర్శించే సమయంలో గుండెపోటు రావడంతో తీవ్ర అస్వస్థులయ్యారు. అదే సమయంలో దేవుడుచేసిన మేలు చిత్రాన్ని నిర్మించినా ఆర్థిక కారణాలవల్ల ఆ చిత్రం విడుదల కాలేదు. మానసికంగా కుంగిపోయిన రాజారావు 1963 సెప్టెంబరు 8న మద్రాసులో మరణించారు.

# ఆరోగ్య సమస్యలకు డీటాక్స్ ఫుడ్స్..!




తొలి అడుగు, ఆరోగ్యం: శరీరాన్ని డీటాక్స్ చేయడం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. దీనికోసం సరైన ఆహారం తీసుకోవడం, తగినంత నీరు తాగడం, అప్పుడప్పుడు ఉపవాసం చేయడం, ఆకుపచ్చ కూరగాయలు, గ్రీన్ టీ, బ్లాక్ టీ వంటివి తీసుకోవడం మంచిది. ఇవి హానికరమైన టాక్సిన్స్ ని బయటకు పంపి, జీర్ణక్రియను మెరుగుపరిచి శక్తిని పెంచుతాయి. డీటాక్స్ చేయడం అంటే శరీరాన్ని శుభ్రపరచడం, విశ్రాంతినివ్వడం. మనం శరీరాన్ని బయటి నుండి మాత్రమే కాకుండా లోపల నుండి కూడా శుద్ధి చేయాలి. డీటాక్స్ చేయడం వల్ల వ్యాధుల ప్రమాదం తగ్గడంతో పాటు రక్తం శుద్ధి అవుతుంది. మలినాలు కూడా తొలగిపోతాయి. నీరసం, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, తలనొప్పి, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలు ఉన్నప్పుడు శరీరాన్ని డీటాక్స్ చేయడం చాలా అవసరం. శరీరానికి పోషకాహారం చాలా ముఖ్యం. పోషకాహారం తీసుకుంటే శరీరం సహజంగానే డీటాక్స్ అవుతుంది. సేంద్రీయ, సహజ పద్ధతుల్లో పండించిన ఆహారం తీసుకోవాలి. నూనె, కారం, మసాలాలు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తగ్గించాలి. సేంద్రియ పద్ధతిలో ఉత్పత్తి చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల శరీరం సహజంగా శుద్ధి అవుతుంది. శరీరాన్ని సహజంగా డీటాక్స్ చేయాలనుకుంటే రోజుకి తగినంత నీరు తాగాలి. నీరు ఎక్కువగా తాగితే బాడీలోని టాక్సిన్స్ మూత్ర రూపంలో బయటికి వెళ్తాయి. రోజుకి 5 నుండి 6 లీటర్ల నీరు తాగడం వల్ల బాడీలో పేరుకుపోయిన మలినాలు బయటికి వచ్చి శరీరం శుభ్రపడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది సహాయపడుతుంది. మనం ప్రతిరోజు ఏదో ఒకటి తింటూ ఉంటాం. దీనివలన బాడీలో టాక్సిన్స్ పేరుకుపోతాయి. కాబట్టి బాడీ డీటాక్స్ అవ్వడానికి అప్పుడప్పుడు ఉపవాసం కూడా చేయాలి. ఒకటి రెండు రోజులు హెవీ మీల్స్ బదులు తేలికైన ఫుడ్ తీసుకోండి. ఈ సమయంలో పండ్లు, కూరగాయలు తినొచ్చు. దీనివలన రోజంతా తేలిగ్గా ఉండటమే కాకుండా కడుపు, జీర్ణ వ్యవస్థకి విశ్రాంతి ఇచ్చినట్టు అవుతుంది. ఆకుపచ్చ కూరగాయలు తినడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వాటిలో బాడీ డీటాక్సీఫికేషన్ ఒకటి. ఆకుపచ్చ కూరగాయల్ని స్మూతీస్, సలాడ్స్ రూపంలో తీసుకోవచ్చు. బచ్చలికూర, పాలకూర, దోసకాయ వంటి వాటిని ఆహారంలో చేర్చుకోవచ్చు. వీటితో పాటు క్యారెట్, బీట్‌రూట్ మొదలైనవి కూడా తీసుకోవచ్చు. వీటిలో ఎక్కువగా యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి బాడీకి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలని అందిస్తాయి.

# ఒంటరితనంతో బాధపడుతున్నారా..?



తొలి అడుగు, ఆరోగ్యం: ఒంటరితనం అనేది ఒక వ్యక్తి అణగారిన మానసిక స్థితి. ఈ పరిస్థితి చాలా కాలం పాటు కొనసాగితే, ఆ వ్యక్తి డిప్రెషన్‌కు గురవుతాడు. కొంత మంది తమతో ఇతర వ్యక్తులు ఉన్నప్పటికీ ఒంటరితనం అనుభవిస్తారు. వారి మానసిక పరిస్థితులు, వేరే వ్యక్తులతో కలవలేకపోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. ఈ రోజు మనం కొన్ని ప్రభావవంతమైన చిట్కాల గురించి తెలుసుకుందాం.. వీటిని అనుసరించి ఒంటరితనం నుండి బయటపడవచ్చు. ఒంటరితాన్ని ఎదుర్కోవడానికి అనేక మార్గాలు ఉన్నాయని మానసిక ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వ్యక్తులను బట్టి వారి మనస్తత్వాలు, అభిప్రాయాలు, ఆలోచనలు వేర్వేరుగా ఉన్నట్లే ఒంటరితనం నుండి బయటపడేలా చేసే చిట్కాలు వ్యక్తులను బట్టి పని చేస్తుంటాయని అంటున్నారు. మీకు సంతోషాన్ని కలిగించే పనులపై దృష్టి పెట్టండి. ఇందులో డ్యాన్స్, వంట, ప్రయాణం లేదా వ్యాయామం వంటి అంశాలు ఉండవచ్చు. దీని కోసం మీరు ఇతరులతో కలిసే అవకాశం దొరుకుతుంది. ఇక్కడ మీరు నలుగురితో మాట్లాడే అవకాశం ఉంటుంది. ఇది మీకు మంచి అనుభూతిని కలిగిస్తుంది. మీరు ఒంటరిగా ఉండరు. ఒంటరితనాన్ని తొలగించడంలో స్వీయ సంరక్షణ చాలా సహాయకారిగా ఉంటుంది. దీని కోసం, మిమ్మల్ని మీరు విలాసపరుచుకోండి, డైట్‌పై దృష్టి పెట్టండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. వర్కవుట్ చేయడమే కాకుండా రాత్రిపూట బాగా నిద్రపోవడానికి ప్రయత్నించండి. అందం, జుట్టు సంరక్షణ వంటి అన్ని విషయాలలో మిమ్మల్ని మీరు బిజీగా ఉంచుకోండి. ఇది మిమ్మల్ని మానసికంగా సంతోషంగా ఉంచుతుంది. ఒంటరితనాన్ని అధిగమించడానికి, మీరు సినిమా లేదా వెబ్ సిరీస్ చూడవచ్చు. లేదంటే, గార్డెనింగ్, మొక్కల్ని పెంచటం అలవాటు చేసుకోండి. అందమైన పూల మొక్కలు, పండ్లు, కూరగాయలు మీ గార్డెన్‌లోనే చూస్తుంటే ఆ ఆనందం మిమ్మల్నీ మరింత సంతోషంగా, ఉత్సహంగా ఉండేలా చేస్తుంది. ఇది ఒంటరిగా అనిపించే బదులు ఆనందించడంపై మీ దృష్టిని ఉంచుతుంది.

# కురుల పోషణకు ఉల్లి రసం..







తొలి అడుగు, ఆరోగ్యం వంటకాలకు రుచిని అందించే ఉల్లి జుట్టు సమస్యలకు కూడా ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా ఉల్లిలోని సల్ఫర్ జుట్టును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఉల్లి జుట్టు సంబంధిత సమస్యలను నయం చేసి, జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జుట్టు రాలడం, చుండ్రు సమస్యల ఉల్లి రసం బలేగా ఉపయోగపడుతుంది. ఉల్లిపాయలు వంటకాల రుచిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎన్నో రకాలుగా మేలు చేస్తుంది. అందుకే వీటిని ఏ వంటకంలోనైనా ఉపయోగిస్తారు. అయితే ఉల్లి అందానికి కూడా మెరుగులు దిద్దుతుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉల్లిపాయల్లో సల్ఫర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జుట్టును ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఉల్లి జుట్టు సంబంధిత సమస్యలను నయం చేసి, జుట్టు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. జుట్టు రాలడం లేదా చుండ్రు సమస్యలతో బాధపడుతుంటే ఉల్లి రసం ఉపయోగించవచ్చు. జుట్టు రాలే సమస్యల నుంచి బయటపడేందుకు ఉల్లిపాయ నూనెను అప్లై చేయడం వల్ల జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది. ఉల్లి నూనెను ఉపయోగించడం వల్ల చుండ్రు సమస్య తొలగిపోతుంది. జుట్టు చిట్లిపోయి పొడిగా ఉన్నట్లయితే ఉల్లి నూనెను జుట్టుకు అప్లై చేయడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. ఉల్లిలో యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి చుండ్రును నయం చేయడంలో సహాయపడతాయి. అంతేకాకుండా జుట్టుకు ఉల్లి రసాన్ని అప్లై చేయడం వల్ల జుట్టు మరింత మెరుస్తూ, మృదువుగా మారుతుంది. షాంపూ చేయడానికి ముందు ఉల్లి రసాన్ని జుట్టుకు అప్లై చేస్తే.. తలకు రక్త ప్రసరణ పెరుగుతుంది. జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. జుట్టును ఒత్తుగా మార్చడంలో సహాయపడుతుంది. చిన్న వయస్సులో నల్లని జుట్టు తెల్లబడితే జుట్టుకు ఉల్లి రసాన్ని అప్లై చేయడం మంచిది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు జుట్టును నల్లగా మార్చడానికి సహాయపడతాయి. ఇంట్లోనే ఉల్లి నూనెను ఎలా తయారు చేయాలో ఇక్కడ తెలుసుకుందాం.. ముందుగా ఉల్లిపాయను మిక్సీలో వేసి మెత్తగా పేస్టు చేసుకోవాలి. యాలి. ఈ పేస్ట్‌ను గుడ్డ ద్వారా వడకట్టి, రసాన్ని వేరుచేయాలి. దీనిలో కొబ్బరి నూనెతో కలిపి 15-20 నిమిషాలు బాగా మరిగించాలి. నూనె చల్లారిన తర్వాత జుట్టుకు అప్లై చేసి మసాజ్ చేయాలి. ఉల్లి నూనె జుట్టు మందంగా, పొడవుగా పెరగడానికి సహాయపడుతుంది. ఉల్లి నూనెను వారానికి ఒకటి లేదా రెండు సార్లు మసాజ్ చేయడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. తల స్నానానికి ముందు ఉల్లి నూనె అప్లై చేసి 1-2 గంటలు వదిలి, ఆపై షాంపూతో కడిగేయాలి. ఆయిల్ స్కాల్ప్ ఉన్నవారు ఉల్లి నూనె ఉపయోగించకపోవడమే మంచిది. ముందుగా ఉల్లిపాయను మిక్సీలో వేసి మెత్తగా పేస్టు చేసుకోవాలి. యాలి. ఈ పేస్ట్‌ను గుడ్డ ద్వారా వడకట్టి, రసాన్ని వేరుచేయాలి. దీనిలో కొబ్బరి నూనెతో కలిపి 15-20 నిమిషాలు బాగా మరిగించాలి. నూనె చల్లారిన తర్వాత జుట్టుకు అప్లై చేసి మసాజ్ చేయాలి. ఉల్లి నూనె జుట్టు మందంగా, పొడవుగా పెరగడానికి సహాయపడుతుంది. ఉల్లి నూనెను వారానికి ఒకటి లేదా రెండు సార్లు మసాజ్ చేయడం వల్ల ప్రయోజనం పొందవచ్చు. తల స్నానానికి ముందు ఉల్లి నూనె అప్లై చేసి 1-2 గంటలు వదిలి, ఆపై షాంపూతో కడిగేయాలి.

# నరాలు బలహీనంగా ఉన్నాయా..?



తొలి అడుగు,ఆరోగ్యం : నరాల వ్యవస్థ శరీరంలో విద్యుత్ సంకేతాలను పంపడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఈ నరాల సరైన పనితీరు కోసం కొన్ని ఖనిజాలు, ప్రోటీన్లు, విటమిన్లు అవసరం. నరాల ఆరోగ్యానికి ఉత్తమమైన కొన్ని ఆహారాల గురించి మీరు తెలుసుకోవాలి. ఈ పోషకాలను కలిగి ఉన్న ఆహారాలు రుచికరంగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా మంచివి.సోయాబీన్ నరాల ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి నరాల వ్యవస్థకు అవసరమైనవి. ఇది మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది.70 శాతం లేదా అంతకంటే ఎక్కువ కోకో కంటెంట్ ఉన్న డార్క్ చాక్లెట్ ఫ్లేవనాయిడ్స్, కెఫీన్, యాంటీఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. ఈ పదార్థాలు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. పైగా వయస్సు బాధిత మానసిక సమస్యలను నెమ్మదిగా తగ్గిస్తాయి. సాల్మన్, ట్యూనా వంటి కొవ్వు ఉన్న చేపలు ఒమేగా 3 కొవ్వు ఆమ్లాల బంగారు మూలం. ఇవి మెదడు నిర్మాణానికి ముఖ్యమైనవి. జ్ఞాపకశక్తి, మానసిక ఆరోగ్యం, నరాల వ్యవస్థను మెరుగుపరుస్తాయి. బటర్ ఎక్కువగా ఉండే పండ్లలో విటమిన్ ఖ, ఫోలేట్‌తో సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడు ఆరోగ్యాన్ని కాపాడుతాయి. మెదడులో రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. గుడ్లు కొలిన్ అనే పోషకాన్ని కలిగి ఉంటాయి. ఇది అసిటైల్కోలిన్‌గా మారుతుంది. ఇది మెదడు కణాలు, ఇతర అవయవాల మధ్య సంభాషణకు అవసరమైనది.

## చిరంజీవితో అంత ఈజీ కాదు సుమా..?



తొలి అడుగు, సినిమా విక్టరీ వెంకటేష్ తో సంక్రాంతికి వస్తున్నాం సినిమా తీసి సంక్రాంతి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు డైరక్టర్ అనిల్ రావిపూడి. ఆల్రెడీ వెంకటేష్ తో ఎఫ్2, ఎఫ్3 సినిమాలు చేసిన అనిల్ సంకాంతికి వస్తున్నాం అంటూ వచ్చి సెన్సేషనల్ హిట్ అందుకున్నారు. వెంకటేష్ కూడా ఈ రేంజ్ సక్సెస్ అందుకోవడం ఈమధ్య కాలం లో జరగలేదు. అందుకే వెంకీ కూడా ఈ సక్సెస్ తో ఫుల్ జోష్ గా ఉన్నాడు. ఐతే అనిల్ రావిపూడి ఈ సినిమా తర్వాత మెగాస్టార్ చిరంజీవితో దాదాపు ప్రాజెక్ట్ కన్ ఫర్మ్ చేశాడు. చిరంజీవి ఇమేజ్ ని వాడుకుంటూ తన మార్క్ ఎంటర్టైనర్ సినిమా చేస్తానని అంటున్నాడు అనిల్ రావిపూడి. ఐతే చిరంజీవి విశ్వంభర రిలీజ్ అయ్యాక చిరు అనిల్ తో సినిమా చేసే ఛాన్స్ లేదు. వెంకటేష్ తో 73 రోజుల్లో సినిమా తీస్తాడేమో కానీ చిరుతో కచ్చితంగా సినిమా రేంజ్ వేరేలా ఉంటుంది. అందుకు తగినట్టుగా ప్రిపరేషన్స్ ఉంటాయి. చిరుతో సినిమాను కూడా 2026 సంక్రాంతికి తెచ్చే ప్లానింగ్ తో ఉన్నాడు అనిల్ రావిపూడి. నిర్మాత కచ్చితంగా దిల్ రాజు గారే అవుతారు. ఐతే షైన్ స్క్రీన్ బ్యానర్ లో సాహు గారపాటి చిరు సినిమా నిర్మించనున్నారు. చిరు అనిల్ ఈ కాంబో కూడా ఆడియన్స్ ని సూపర్ గా ఎంటర్టైన్ చేస్తుందని అంటున్నారు. మరి చిరంజీవిని పెట్టుకుని సంక్రాంతికి వస్తున్నా, తరహాలోనే సంక్రాంతికి రిలీజ్ ప్లాన్ వర్క్ అవుట్ అవుతుందా లేదా అన్నది చూడాలి.

## పూజా బ్యాడ్ లక్ కొనసాగుతుందిగా..!

తొలి అడుగు, సినిమా : బుట్ట బొమ్మ పూజా హెగ్దే తెలుగులో పెద్దగా ఛాన్సులు రాబట్టుకోవట్లేదు. రాధే శ్యాం తర్వాత గుంటూరు కారం ఛాన్స్ వచ్చినట్టే వచ్చి మిస్ అవ్వగా ఆ తర్వాత నుంచి ఒక్క ఆఫర్ రాలేదు. దానికి రీజన్స్ ఏంటన్నది తెలియదు కానీ పూజా హెగ్దేకి బాలీవుడ్ లో కూడా పెద్దగా కలిసి రావట్లేదని చెప్పొచ్చు. పూజా హెగ్దే లేటెస్ట్ గా షాహిద్ కపూర్ హీరోగా నటించిన దేవ సినిమాలో నటించింది. రోషన్ ఆండ్రూస్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా లాస్ట్ ఫ్రై డే రిలీజైంది. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర దూకుడు చూపించట్లేదు. పూజా హెగ్దేకి బాలీవుడ్ లో ఉన్న ఏకైక ఆఫర్ అదే.. కానీ ఆ సినిమా రిజల్ట్ కూడా తేడా కొట్టేసింది. పూజా హెగ్దే బ్యాడ్ లక్ ఇంకా కొనసాగుతుంది అనిపించేలా ఈ సినిమా ఫలితం ఉంది. పూజా హెగ్దే మొన్నటిదాకా స్టార్ సినిమాలతో అదరగొట్టేసింది. కానీ సడెన్ గా అమ్మడు ఎందుకో వెనకపడింది. ఇక చేస్తున్న సినిమాలు కూడా ఆశించిన ఫలితాన్ని ఇవ్వట్లేదు. అందుకే ఆమెను పక్కన పెట్టేస్తున్నారు మేకస్. షాహిద్ కపూర్ దేవా మీద పూజా హెగ్దే చాలా హోప్స్ పెట్టుకుంది. కానీ సినిమా మాత్రం కొన్ని యాక్షన్ సీన్స్ తప్ప పెద్దగా ఏమి లేదని ఆడియన్స్ తేల్చి చెప్పారు. మరి తెలుగు నుంచి కూడా పూజా హెగ్దే ఏదైనా ఆఫర్ రాబడుతుందా లేదా అన్నది చూడాలి. పూజా హెగ్దే ఫ్యాన్స్ మాత్రం ఆమె తిరిగి తెలుగు సినిమాలు చేస్తే చూడాలని కోరుతున్నారు.




## రెండు క్రేజీ సినిమాలతో మిస్టర్ బచ్చన్ బ్యూటీ..!



తొలి అడుగు,: సినిమా మాస్ మహారాజ్ రవితేజ సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ భాగ్య శ్రీ బోర్స్. అమ్మడు ఆ సినిమాతో ఫ్లాప్ అందుకున్నా ఆడియన్స్ లో మాత్రం మంచి క్రేజ్ తెచ్చుకుంది. అంతేకాదు వరుస ఆఫర్లు కూడా పట్టేసింది. మిస్టర్ బచ్చన్ బ్యూటీకి తన కెరీర్ మీద తన తొలి సినిమా ఫలితం ఎఫెక్ట్ ఏమాత్రం పడలేదని తెలుస్తుంది. మిస్టర్ బచ్చన్ సినిమా ఫ్లాప్ అయినా కూడా భాగ్య శ్రీ ఎక్కడ తగ్గట్లేదు. ఇప్పటికే దుల్కర్ సల్మాన్ తో కాంత సినిమాలో నటిస్తున్న అమ్మడు. ఆ సినిమాతో పాటుగా విజయ్ దేవరకొండ గౌతం తిన్ననూరి సినిమాలో కూడా నటిస్తుంది. విజయ్ సినిమా అంటే ఇక హీరోయిన్ కి డబుల్ క్రేజ్ పక్కా అని చెప్పొచ్చు. అందులోనూ భాగ్య శ్రీ లాంటి అందాల భామకు మరింత క్రేజ్ ఏర్పడే ఛాన్స్ ఉంటుంది. ఇక ఈ సినిమాతో పాటు రామ్ 22 సినిమాలో కూడా భాగ్య శ్రీ నటిస్తుంది. ఈ సినిమాను మహేష్ బాబు డైరెక్ట్ చేస్తున్నారు. కాంతా తెలుగు, తమిళ్ బైలింగ్వెల్ గా వస్తుండగా విజయ్ దేవరకొండ, రామ్ సినిమాలు డైరెక్ట్ తెలుగు సినిమాలుగా వస్తున్నాయి. విజయ్ దేవరకొండ సినిమా రెండు భాగాలుగా రాబోతుందని టాక్. సో 2 పార్ట్ లు అంటే తప్పకుండా హీరోయిన్ పాత్రకు మంచి వెయిట్ ఉంటుందని చెప్పుకుంటున్నారు. ఈ సినిమాల్లో ఏ ఒక్కటి క్లిక్ అయినా భాగ్య శ్రీ బోర్స్ కెరీర్ మరింత జోష్ తెచ్చుకునే ఛాన్స్ ఉంటుంది. మరి ఈ సినిమాల్లో ఏది అమ్మడికి ఎలాంటి క్రేజ్ తెస్తుందో చూడాలి.

## నాని ప్యారడైజ్.. అందులో నిజమెంత..?




తొలి అడుగు, సినిమా న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం హిట్ 3 సినిమా చేస్తున్నాడు. తనే నిర్మాతగా శైలేష్ కొలను డైరెక్షన్ లో ఈ సినిమా తెరకెక్కుతుంది. ఈ సినిమా తర్వాత నాని దసరా డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెలతో పారడైజ్ సినిమా చేయనున్నాడు. ఈ సినిమాకు ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తైనట్టు తెలుస్తుంది. నాని పారడైజ్ సినిమాతో మరోసారి దసరా రిజల్ట్ రిపీట్ చేయాలని చూస్తున్నాడు. ఐతే నాని పారడైజ్ కు అనిరుద్ రవిచంద్రన్ మ్యూజిక్ అందిస్తున్నట్టు తెలుస్తుంది. సినిమా కు అనిరుద్ మ్యూజిక్ అని అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఐతే ఈ సినిమాను శ్రీకాంత్ ఓదెల రెండు భాగాలుగా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. నాని కూడా ఈ సినిమా కోసం తన లుక్ కూడా కొత్తగా ఉండేలా చూస్తున్నాడట. నాని శ్రీకాంత్ మళ్లీ కలుస్తున్నారని తెలియగానే న్యాచురల్ స్టార్ ఫ్యాన్స్ కి ఫుల్ జోష్ ఏర్పడింది. నాని పారడైజ్ సినిమా మిగతా స్టార్ కాస్ట్ ఇంకా మరిన్ని డీటైల్స్ నాని అండ్ టీం త్వరలో అనౌన్స్ చేస్తారని తెలుస్తుంది. నాని మాత్రం పారడైజ్ సినిమాను సంథింగ్ స్పెషల్ గా ఉండేలా ప్లాన్ చేస్తున్నారని తెలుస్తుంది. పారడైస్ సినిమా ఇంకా మొదలు పెట్టనేలేదు శ్రీకాంత్ తన థర్డ్ సినిమాను మెగాస్టార్ చిరంజీవితో ఫిక్స్ చేసుకున్నాడు. ఐతే ఈ సినిమా నిర్మాతగా నాని వ్యవహరించడం విశేషం.

## నా ప్రతి విజయంలో మా నాన్న




తొలి అడుగు, : అండర్ 19 వరల్డ్ కప్ సత్తా చాటిన తెలంగాణ క్రికెటర్ గొంగడి త్రిషకు ఘన స్వాగతం లభించింది. మంగళవారం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు అండర్ 19 ఉమెన్ ప్లేయర్స్ త్రిష, ధ్రితి కేసరి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్లేయర్స్‌కు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ స్వాగతం పలికింది. అనంతరం త్రిష మీడియాతో మాట్లాడుతూ.. "మేం పడ్డ కష్టానికి ప్రతిఫలం దక్కింది. ఇకనుంచి మరింత కష్టపడి సీనియర్ టీమ్‌లో చోటు సాధించడమే లక్ష్యం. మ్యాచ్ లో ఎలాంటి ఒత్తిడిని తీసుకోలేదు. ప్రతి మ్యాచ్‌లో మా పాత్ర ఏంటి అని మాత్రమే ఆలోచించాం. ఈసారి ధృతికి అవకాశం రాలేదు కానీ. తను చాలా మంచి ప్లేయర్. నా ప్రతి విజయంలో మా నాన్న ఉన్నారు" అని తెలిపింది. కాగా.. భారత్ రెండోసారి అండర్ 19 వరల్డ్ కప్ నెగ్గడంలో గొంగడి త్రిష కీలక పాత్రపోషించింది. సంచలన బ్యాటింగ్‌తో పాటు అసాధారణ బౌలింగ్ ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఫైనల్లోనూ గొంగడి త్రిష(33 బంతుల్లో 8x4తో 44 నాటౌట్) అదరగొట్టింది. బౌలింగ్‌లోనూ 3 వికెట్లు తీసింది. టైటిల్ సాధించిండంలో కీ రోల్ పోషించిన త్రిష ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## ఇలాంటి ఇన్నింగ్స్ నేనెప్పుడూ చూడలేదు




తొలి అడుగు, : ఐదు టీ20ల సిరీస్‌లో బౌలింగ్, బ్యాటింగ్ రెండింటిలోనూ ఇంగ్లండ్ తేలిపోయింది. చివరి టి20లో భారత్ చేతిలో చిత్తుచిత్తుగా ఓడి ఘోరపరాభావాన్ని మూటగట్టుకుంది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 247 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం లక్ష ఛేదనకు దిగిన ఇంగ్లండ్ జట్టు కేవలం 10 ఓవర్లలోనే 97 పరుగులకే చాపచుట్టేసింది. అయితే భారత బ్యాటర్లలో అభిషేక్ శర్మ 135 ( 54 బంతుల్లో 7x4, 13x6) మెరుపు సెంచరీతో చెలరేగగాడు. ఇక ఈ మ్యాచ్ అనంతరం ఇంగ్లండ్ సారథి జోస్ బట్లర్ మాట్లడుతూ.. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్ శర్మపై ప్రశంసల వర్షం కురిపించాడు. అభిషేక్ శర్మ గురుంచి ఎంత చెప్పుకున్న తక్కువే. నేను ఇప్పటివరకు నా కెరీర్‌లో ఎంతో క్రికెట్ చూశాను. కానీ టీ20ల్లో అభిషేక్ శర్మ లాంటి విధ్వంసకర ఇన్నింగ్స్‌ను చూడడం ఇదే తొలిసారి' అని బట్లర్ అన్నాడు.

## పటిష్ఠంగా టీమిండియా ఆతిథ్య జట్టుకు సవాల్ వంటిదే..



తొలి అడుగు, : ఐదు టి20ల సిరీస్‌ను 4-1తో కైవసం చేసుకొని ఘనంగా ముగించిన భారత్ ఇప్పుడు మరో పోరాటానికి సిద్ధమైంది. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. మరో రెండు వారాల్లో ప్రారంభంకానున్న ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు జరుగబోయే ఈ సిరీస్ టీమిండియాకు కీలకంగా మారింది. ఈ నెల 6వ తేదీ నుంచి ఈ సిరీస్ షురుకానుంది. నాగ్‌పూర్ వేదికగా జరిగే తొలి వన్డేతో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో బరిలోకి దిగే భారత జట్టే ఈ సిరీస్ ఆడనుంది. మెగా టోర్నీకి ముందు ఈ మూడు వన్డేలను టీమిండియా సన్నాహకంగా ఉపకరించనుంది. అయితే.. పొట్టి సిరీస్‌కు దూరంగా ఉన్న సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్, రిషభ్ పంత్, రవీంద్ర జడేజా, యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ ఈ సిరీస్‌తోనే రీఎంట్రీ ఇవ్వనున్నారు. దాంతో టీమిండియా కాంబినేషన్ ఎలా ఉంటుందనేదానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. వెన్ను నొప్పితో జస్‌ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌లోని తొలి రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉండనున్నాడు. దాంతో పేస్ విభాగాన్ని ఎవరు నడిపిస్తారనేది కూడా చర్చనీయాంశమైంది. అయితే ముగిసిన టి20 సిరీస్‌లో సీనియర్ పేసర్ మహ్మద్ షమీ జట్టులో చేరిన సంగతి తెలిసిందే. ఈ సిరీస్‌లోనూ షమీ కొనసాగిస్తారా లేదా అనేది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మకు జతగా ఎవరు ఓపెనింగ్ చేస్తారు? వికెట్ కీపర్‌గా రిషభ్ పంత్, కెఎల్ రాహుల్‌లో ఎవరికి చోటు దక్కుతుందనేది కీలకంగా మారింది. ఈ సందేహాలన్నింటికీ ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో పరిష్కారం లభించనుంది. ఇప్పటికే ఈ సిరీస్ బరిలో నిలిచే ఆటగాళ్లు నాగ్‌పూర్ చేరుకొని బిసిసిఐ నిర్వహిస్తున్న ప్రీ- ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొన్నారు. ఓపెనింగ్ జోడీలో లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం చూస్తే.. యశస్వి జైస్వాల్ ఓపెనర్‌గా బరిలోకి దిగనున్నాడని తెలుస్తోంది.

## సత్యజ్యోతికి కాంస్యం



తొలి అడుగు, : 38వ జాతీయ క్రీడల్లో ఆంధ్రప్రదేశ్‌కు మరో పతకం దక్కింది. వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ఆంధ్రకు చెందిన సత్యజ్యోతి కాంస్య పతకం చేజిక్కించుకుంది. దీంతో ఆంధ్ర పతకాల సంఖ్య మూడుకు చేరింది. బుధవారం జరిగిన 87 ప్లస్ కిలోల కేటగిరీలో విజయనగరం జిల్లాకు చెందిన టి.సత్యజ్యోతి విజయ ఢంకా మోగించింది. కాంస్యం పథకం సాధించి రాష్ట్రానికి గర్వ కారణంగా నిలిచింది. సత్యజ్యోతికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ట్విటర్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఎపికి పురుషుల 67 కిలోల విభాగంలో నీలం రాజు, 71 కేజీల మహిళల విభాగంలో పల్లవి ఇప్పటికే స్వర్ణ పతకాలు గెలిచిన సంగతి తెలిసిందే. జాతీయ క్రీడల్లో ఓ సంచలనం నమోదైంది. పురుషుల 10మీ. ఎయిర్ పిస్టల్ విభాగంలో 15ఏళ్ల జొనాథన్ గవిన్ ఆంటోనీ టోక్యో ఒలింపియన్ సౌరబ్ చౌదరిపై విజయం సాధించి ఫైనల్‌కు చేరాడు. ఇరువురు 578పాయింట్లతో సమంగా నిలవగా.. షూట్ ఆఫ్‌లో జొనాథన్ టార్గెట్‌కు దగ్గరగా చివరి బుల్లెట్‌ను కొట్టాడు. ఈ ఏడాది బోర్డు పరీక్షలకు సిద్ధమౌతున్న జొనాథన్‌కు ఈ గెలుపు ఎంతో ప్రత్యేమైనది. ఫైనల్‌కు చేరిన 8మందిలో సీనియర్ ఆటగాడు, జాతీయ క్రీడల స్వర్ణ పతక విజేత సరబ్‌జ్యోతి సింగ్ కూడా ఉన్నారు.

## వెలిగిన వింటర్ గేమ్స్ జ్యోతి



తొలి అడుగు, : 9వ ఆసియా శీతాకాల(వింటర్)గేమ్స్ చైనాలోని హర్బిన్ వేదికగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. సోమవారం జరిగిన ప్రారంభోత్సవాల జ్యోతి(టార్చ్) రిలే హర్బిన్‌లోని బరోక్ బ్లాక్‌లో ప్రారంభమై మొత్తం 11 కిలోమీటర్లు పయనించి సాంగ్హువా నది వద్ద గల వెట్ల్యాంట్ పార్క్‌లోని ప్రసిద్ధ స్నోమాన్ స్కేర్‌కు చేరుకుంది. జావోలిన్ పార్క్, సెంట్రల్ స్ట్రీట్‌లను దాటి వచ్చింది. టార్చ్‌ను తొలుత చైనా మాజీ మహిళా స్కేటర్ షెన్ జు అందుకొని రిలేలో పాల్గొన్నారు. మొత్తం 120మంది టార్చ్ బేరర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. టార్చ్ చైనాలో నగరాలన్నీ తిరిగి సాయంత్రం హర్బిన్‌కు చే మంగళవారం జరిగే మిక్స్‌డ్ డబుల్స్ కర్లింగ్ రౌండ్ రాబిన్ లీగ్‌లో ఆతిథ్య చైనా జట్టు బరిలోకి దిగనుంది. తొలి బంగారు పతకాన్ని 8వ తేదీ ఉదయం ప్రదానం చేయనున్నారు. వింటర్ గేమ్స్ చరిత్రలో 1,270మంది అథ్లెట్లు పాల్గొనడం ఇదే తొలిసారి. భారత్‌నుంచి మొత్తం 76మంది వింటర్ గేమ్స్‌లో ప్రాతినిధ్యం వహిస్తుండగా.. ఇందులో పురుషుల విభాగంలో 54మంది, మహిళల విభాగంలో పోటీపడనున్నారు. ఆల్పైన్ స్కేటింగ్, క్రాస్ కంట్రీ, ఫిగర్ స్కేటింగ్, ఐస్ హాకీ, షార్ట్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్, స్కీ మౌంటేనిరంగ్, స్నో బోటింగ్, అథ్లెట్లు పతకాల రేసులో ఉన్నారు. 9వ ఆసియా వింటర్ గేమ్స్ ఫిబ్రవరి 7 నుంచి 14వరకు జరగనున్నాయి.